

భూ సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

3




# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

శనివారం । 28 । జూన్ । 2025 పేజీలు 5


# బోనం .. ఘనం



నాగిరెడ్డిపేట్,జూన్27(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలం వాడి గ్రామంలోని ముత్యాల పోచమ్మకు బోనాల ఉత్సవాలు నిర్వహించారు. మహిళలు ఇంటికో బోనం తీశారు. ఊరేగింపు సందర్భంగా డప్పు చప్పుళ్లు, డీజే మోత, శివ సత్తుల నృత్యాలు అలరించాయి. ఆ మేరకు బోనాలతో ఆలయానికి చేరుకున్నారు. అనంతరం వాటిని సమర్పించి మొక్కులు చెల్లించారు. వర్షాలు బాగా కురిసి ప్రాజెక్ట్ నిండు కుండల నిండి మండలంలో పాడి పంటలు సమృద్ధిగా పండాలని మొక్కుకున్నారు. గ్రామ పెద్దలు,గ్రామస్థులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# గాడితప్పిన జీజీహెచ్ పాలన

5

రెగ్యులర్ సూపరింటెండెంట్ వచ్చినా మారని దుస్థితి .. చక్రం తిప్పుతున్న ఒక వైద్యుడు?
భద్రత పేరుతో మీడియాపై పోలీసుల ఆంక్షలు

నిజామాబాద్ బ్యూరో, ప్రజాజ్యోతి, జూన్ 27:



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

ఏర్గట్ల జూన్ 27:(ప్రజాజ్యోతి) : ఏర్గట్ల మండలంలోని బట్టా పూర్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆకుల రవి, లబ్ది దారులతో కలిసి శుక్రవారం భూమి పూజ నిర్వహించి, ముగ్గు పోసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనా ప్రతి ఒక్కరు ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బత్తుల సంజీవ్, మూడ్ రాజు నాయక్,ఫీల్డ్ అసిస్టెంట్ కొండ రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు, పాల్గొన్నారు.



## అడవులు నరికి సాగు చేస్తే చర్యలు తప్పవు

**జిల్లా అటవీ శాఖ అధికారి నికిత**

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జూన్ 27** అడవుల్లో చెట్లను నరికి భూమి సాగు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా అటవీ శాఖ అధికారి నికిత అన్నారు.పెద్ద కొడపగల్ మండలములోని కాటేపల్లి శివారులోని అటవీ ప్రాంతాన్ని పరిశీలించారు.ఈ మధ్యకాలంలో అటవీ ప్రాంతంలో చెట్ల నరుకుతు భూమి సాగు చేస్తున్నారని ఫిర్యాదులు రావడంతో అడవి ప్రాంతాన్ని పరిశీలించారు.చదును భూమి సాగు చేసిన అడవి ప్రాంతాన్ని పరిశీలించి స్థానికులతో మాట్లాడారు. చెట్లు నరుకుతే ఎలాంటి ప్రమాదాలు జరుగుతాయో ప్రజలకు వివరించారు. అక్రమనకు గురి అయినా అటవి ప్రాంతాన్ని మళ్లీ మొక్కలు నాటుతామని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎఫ్డిఓ సునీత, ఎఫ్ఆర్ఓ రవికుమార్,అటవీశాఖ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎంపీని కలిసిన నిజాంసాగర్ కాంగ్రెస్ నేతలు

**నిజాంసాగర్ ప్రజా జ్యోతి జూన్ 27**నిజాంసాగర్ మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ షేట్కార్ ను హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మండలానికి చెందిన పలు విషయాల గురించి చర్చించారు. మండలాల్లోనే ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని ఆయనని కోరారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి సభ్యుడు చీకోటి జయ ప్రదీప్, ఎస్కే గౌస్, సంపత్ రెడ్డి, సాయి గౌడ్ సాయ గౌడ్ పాల్గొన్నారు.



# ఇందూరులో పసుపు బోర్డు .. గర్వకారణం

**కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పర్యటన జిల్లా అభివృద్ధికి కీలక మలుపు**

**భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి....**




**బోధన్ జూన్ 27. (ప్రజాజ్యోతి)** జాతీయ పసుపు బోర్డు భవన కార్యాలయ ప్రారంభోత్సవంలో భాగంగా ఆదివారం ఇందూర్ పట్టణములో జరిగే రైతు మహా సమ్మేళనన్ని విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి అన్నారు. ఎడపల్లి మండలకేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ పసుపు బోర్డు కార్యాలయ భవన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా భారత ప్రభుత్వ హోమ్ శాఖ మంత్రి వర్యులు అమిత్ షా హాజరవుతున్నారని అన్నారు.ఎంపీ ధర్మపురి అరవింద్ ఇచ్చిన బండ్ పేపర్ వాగ్దానం నిజమవుతుండటాన్ని ప్రశంసించారు. అమిత్ షా పర్యటన జిల్లాకు కీలక మలుపుగా మారనుందని, ఈ సభకు పెద్ద ఎత్తున రైతులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేస్తే కేంద్రం నుండి రాష్ట్రానికి మరిన్ని అభివృద్ధి పనులను సాధించవచ్చని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీని కార్యకర్తలు కష్టపడిగెలిపిస్తే రాష్ట్రంలో అధికారం చేజిక్కించుకునే అవకాశం ఉందన్నారు. అనంతరం ఈ పర్యటనపై కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ రైతు మహాసభ సమ్మేళనానికి రైతులు, మహిళలు, ప్రజలు, భాజపా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాజపా మండల అధ్యక్షుడు కోలా ఇంద్రకరణ్, బోధన్ అసెంబ్లీ కన్వీనర్ కూరెళ్ళ శ్రీధర్, నాయకులు మల్లెపూల శ్రీనివాస్, సూర కిరణ్, గంగారాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## నామ మాత్రంగా ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం శూన్యం

**ప్రజావాణికి స్పందన కరువై... ఉన్నతాధికారికి ఫిర్యాదు**

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జూన్ 27** ప్రజావాణికి స్పందన కరవై.. ఉన్నతాధికారికి ఫిర్యాదు చేసిన సంఘటన కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్ గల్ మండల తహసీల్దార్ కార్యాలయంలో చోటు చేసుకుంది. వివరాల్లో వెళ్ళితే...పెద్ద కొడప్ గల్ మండల కేంద్రానికి చెందిన సర్మొండ్వార్ రమేష్ తన ఇంటి వెనకలా ఉన్న దోసపల్లి తులసిదాస్ తన ఇంట్లోనే వడ్రంగి మిషన్ పెట్టి పనులు చేస్తుండడంతో, ఆ పనిలో భాగంగా వచ్చిన శబ్దాలతో,దుమ్ము ధూళితో తమతో పాటు, కాలనీ వాసుల ఆరోగ్యాలు పాడవుతున్నాయని 23 మర్చిలో తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణిలో పిర్యాదు చేసిన లాభం లేకపోవడంతో, విసుకొచ్చి మండల తహసీల్దార్ కార్యాలయ సందర్శనకు వచ్చిన సబ్ కలెక్టర్ కిరణ్మయికి గతంలో ప్రజావాణిలో పిర్యాదు చేసిన దరఖాస్తును ఇచ్చి న్యాయం చేయాలని పిర్యాదు చేసాడు. ఈ దరఖాస్తు పై సబ్ కలెక్టర్ స్పందిస్తూ... దరఖాస్తు పై విచారణ జరుపుతామని తెలిపారు.



## రైతులకు రైతు భరోసా పూర్తిగా వేయాలి

ఏర్గట్ల జూన్ 27:(ప్రజాజ్యోతి): రైతులకు రావాల్సిన రైతు భరోసా రూ. 25 వేల కోట్ల డబ్బులు వెంటనే రైతుల ఖాతాల్లోకి వెయ్యాలని ఏర్గట్ల బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏనుగందుల రాజాపూర్ణనందం, మాజీ ఎంపీపీ కొలిప్యాక ఉపేందర్ రెడ్డి డిమాండ్ చేసారు. పార్టీ కార్యకర్తలతో కలిసి ఏర్గట్ల తహసీల్దార్ మల్లయ్యకు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ.. కేసీఆర్ రాష్ట్ర రైతుల మొహాల్లో చిరునవ్వు చూడానికి, రైతులకు కష్టలు రాకుండా, అప్పుల పాలు గాకుండా ప్రతి పంట సీజన్ ల్లో రైతు బందు పథకం ద్వారా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసి రైతులకు అండగా నిలిచారాని, కాని అబద్దాలు, మోసపురితమైన ప్రచారం చేసి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రెండుసార్లు రైతు బంధు ఏగగొట్టి ఇప్పుడు ఎలక్షన్ కోసం ఖాళీ రూ.19 వేల కోట్లు మాత్రమే వేశారని మూడుసార్లు రైతుల ఖాతాల్లో వెయ్యవల్సిన రైతు బందు డబ్బులు మొత్తం రూ. 40 వేల కోట్లు కాగా రూ.19వేల కోట్లు వేసి చేతులు దులుపుకున్నారని, ఇదంతా తెలంగాణ ప్రజానీకం, రైతులు గమనిస్తూన్నారని కాంగ్రెస్ పార్టీ కి ఇక నూకలు చెల్లినవని అయన అన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దేవుడు నర్సయ్య, సొసైటీ చైర్మన్ లు బర్మ చిన్న నర్సాయ్య, పెద్ద కాపు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఏంపిటిసి సభ్యుడు జక్కని మధుసూదన్, పార్టీ నాయకులు అంజి రెడ్డి, బద్దం శ్రీనివాస్ రెడ్డి, బద్దం ప్రభాకర్, బద్దం హన్మాండ్లు, లక్కం నర్సయ్య, కొలిప్యాక శ్రీనివాస్ రెడ్డి, కూతురు చిన్న సాయన్న, మేర తిరుపతి, గన్నరపు రాజేశ్వర్, ఏలేటి బాల్ కిషన్ రెడ్డి, శ్యాం రెడ్డి, రొక్కేడ మోహన్, సోమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కుశ లింబాద్రి, అట్ల పోషన్న, వార్డు మెంబర్ శ్రీనివాస్, ప్రవీణ్ యాదవ్, ఇమామ్, నరేందర్ రెడ్డి,అనుక్ గంగాధర్, తదితరులు, పాల్గొన్నారు.

# భూ సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

## సబ్ కలెక్టర్ కిరణ్మయి

ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జూన్ 27 భూభారతిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి లబ్ధిదారులకు న్యాయం చేయాలని సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు. పెద్ద కొడపగల్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ చేస్తున్న విధానాన్ని పరిశీలించారు.దరఖాస్తుల పరిష్కారానికి ఇలాంటి చర్యలు తీసుకుంటున్నారో స్థానిక రెవెన్యూ అధికారుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పరిష్కారించెందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దశరథ్, నాయబ్ తహసీల్దార్ రవికాంత్, ఆర్ ఐ అంజయ్య,రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

## పిఆర్టియు మండల నాయకులు

**కామారెడ్డి ప్రతినిధి జూన్ 27 (ప్రజా జ్యోతి):**ప్రతి ఉద్యోగ ఉపాధ్యాయునికి పదవి విరమణ తప్పదని మండల పిఆర్టియు అధ్యక్షులు రమణ అన్నారు. శుక్రవారం బత్తిని మాధవి మధుకర్ ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం ఎస్సి వాడ జూన్ 30వ తేదీ న పదవి విరమణ చేస్తున్న సందర్భంగా శు క్రవారం స్థానిక వివేకానంద కాలనీలోని సీతారామాంజనేయ కళ్యాణ మండపంలో జరిగిన పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి టిఆర్టి నాయకులు మండల పిఆర్టియు నాయకులు రూరల్ పిఆర్టియు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రధానోపాధ్యాయుడు మధుకర్ కు ఘన సన్మానం చేశారు. బత్తినీ మధుకర్ పదవి విరమణ మహోత్సవం అంగ రంగ వైభవంగా కొడుకుల కోడళ్ళు, మనుమలు మనుమరాళ్ళ, ఆత్మీయుల మద్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పిఆర్టియు అర్బన్ కామారెడ్డి మండల శాఖ అధ్యక్షుడు డివి రమణ, ప్రధాన కార్యదర్శి స్వామి, కామారెడ్డి రూరల్ శాఖ అద్యక్షుడు హన్మండ్లు, ప్రధాన కార్యదర్శి కృష్ణారావు, కామారెడ్డి అర్బన్ మండల కార్యవర్గం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పిఆర్టియు శాఖ అధ్యక్షులు రమణ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి పదవి విరమణ చేయక తప్పదని మధుకర్ తమ విధుల పట్ల పూర్తిస్థాయిలో విద్యార్థులకు న్యాయం చేసి జీవితం సార్థకత చేసుకున్నాడనీ కొనియాడారు. అంతే కాకుండా పాఠశాలను సుందరంగా తీర్చిదిద్ది విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకునే విధంగా పాఠశాలను పూర్తిస్థాయిలో నవీకరణ చేసి ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఎస్సీ వాడ పాఠశాలలను తీర్చిదిద్దిన ఘనత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుకర్ కె దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గంజి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నీలం లింగం, రాష్ట్ర సలహాధ్యక్షులు గోవర్ధన్, తుమ్మ రమేష్, మెరుగు అశోక్, అరుంధతి, సీనియర్ పిఆర్టియు నాయకులు పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు పనిచేస్తున్న ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పాఠశాలల్లో నూతనంగా 584 విద్యార్థులు చేరిక

## మండల విద్య అధికారి ప్రవీణ్ కుమార్

ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జూన్ 27 'బాడిబాట' కార్యక్రమానికి విశేష స్పందన లభించిందానీ పెద్ద కొడపగల్ మండల విద్య అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు.అనంతరము మండల విద్య అధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ...ఇప్పటి వరకు మండల పరిధిలోని వివిధ పాఠశాలలో 584 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరడం జరిగిందాని తెలిపారు.గత సంవత్సరం 2162 విద్యార్థుల సంఖ్య ,ప్రస్తుతం 2311 కు చేరింది.బడి బాటలో భాగంగా విద్యార్థిని విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులు 2214,పాఠ్యపుస్తకాలు 11079,నోట్ పుస్తకాలు 7004,



వర్క్ బుక్కులు 4338 పంపిణీ చేయడం పూర్తి అయింది అన్నారు. ప్రస్తుతం ఇంకా అడ్మిషన్లు ప్రక్రియ కొనసాగుతుందాని ఆయన తెలిపారు.విద్యార్థుల సంఖ్య పెంచడానికి ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థుల సంఖ్య పెంచడం జరిగింది అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడానికి గ్రామస్థులు సహకరించాలి అన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేత

**ఎల్లారెడ్డి జూన్ - 27(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని తిమ్మాపూర్ తండాలో ఈనెల 22న తాండ కు చెందిన నేనావత్ రవికుమార్ విద్యుత్ షాక్ తో మృతి చెందడంతో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, యూత్ అధ్యక్షులు సంతోష్ నాయక్ వారి కుటుంబానికి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. రవికుమార్ మృతి తీరని లోటని ఈ సందర్భంగా వారి కుటుంబానికి మనో ధైర్యం కల్పించారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఆయన వెంట తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ మామిడి రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు సంతోష్ కుమార్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు నాగం శ్రీనివాస్, తిమ్మాపూర్ తండా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ప్రకాష్ నాయక్, పార్టీ నాయకులు చూడ సంజీవులు, తదితరులు ఉన్నారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

**ఎల్లారెడ్డి - 27(ప్రజా జ్యోతి)** రాబోయే స్తానిక ఎన్నికల్లో సత్తా చాటాలని టీపీసీసీ అధికార ప్రతినిధి వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డి మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తెచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికల్లో మరో మారు సత్తా చాటాలన్నారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలను ప్రభుత్వం, పార్టీ అధిష్టానం గుర్తిస్తుందన్నారు. గత శాసనసభ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఎన్ని అడ్డంకులు ఎదురైనా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నమని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాను డ్యూటీ చేసేందుకు ప్రజలు సొమ్మును విచ్చలివిడిగా ఖర్చు చేయడంతో ప్రస్తుతం ప్రభుత్వానికి నిలువ బడ్జెట్ తో పాటు ఆదాయం లేకపోవడంతో హామీల అమలు కోసం రాష్ట్రప్రభుత్వం చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడలేని విధంగా బీసీ కులగణన చేపట్టడం జరిగిందని ఈ కుల గుణాలను టిఆర్ఎస్ బిజెపి పార్టీలు తప్పుగా ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కార్యకర్తలు నాయకులు ఐక్యంగా ఉండి స్థానిక సంస్థ ఎన్నికలు సంస్థల చాటాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంట గ్యాస్ సిలిండర్ ఉచిత విద్యుత్ బతకలను అమలు చేస్తూ రైతు భరోసా ఇందిర మైండ్లు భూమిలేని వ్యవసాయకులకు ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ప్రవేశపెట్టి దశలవారీగా ఇచ్చిన హామీలను నిలుపుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష రూపాయలు రుణమాఫీని విడుదలవారీగా విడుదల చేసి రైతుల వడ్డీలు చెల్లించి రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకున్నారని ఆరోపించారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాన్నిదాని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మండలాల యూత్ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ సర్పంచ్లు మాజీ ఎంపిటిసిలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# పరిసరాల పరిశుభ్రత అవసరం

నిజాంసాగర్ ప్రజా జ్యోతి జూన్ 27

నిజాంసాగర్ మండలంలోని బంజేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎంపీడీవో గంగాధర్ తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కానీ వాసులకు ఆయన సూచించారు. నీటిని నిల్వ ఉంచుకో రాదని, ఎప్పటికప్పుడు శుభ్రపరచుకొని ఆయన చెప్పారు. అనంతరం సిజనల్ వ్యాధులపై కాలనీలలో తిరుగుతూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భీమ్రావు, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, సూపర్వైజర్ తదితరులు ఉన్నారు.





## ఇందిరమ్మ ఇళ్ళను త్వరగా పూర్తి చేయాలి

మండల ప్రత్యేక అధికారి కిషన్

ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జూన్ 27

ఇందిరమ్మ ఇళ్ళు త్వరగా పూర్తి చేయాలని పెద్ద కొడపగల్ మండల ప్రత్యేక అధికారి కిషన్ అన్నారు. పెద్ద కొడపగల్ మండలంలోని కాటేపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను అయన పరిశీలించారు. అనంతరం అయన మాట్లాడతూ.... ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఇండ్ల నిర్మాణం చేసుకోవాలని లబ్బిదారులకు సూచించారు.ఇళ్ల నిర్మాణంలో వెగవతం చేసి తోందరగా పూర్తి చేయాలి అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మి కాంత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రదీప్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దాబాల్లో మద్యం విక్రయిస్తే చర్యలు

ఎల్లారెడ్డి జూన్- 27(ప్రజా జ్యోతి) దాబాల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవని ఎల్లారెడ్డి ఎస్పై బొజ్జ మహేష్ తెలిపారు. జిల్లా ఎస్పీ రాజేశ్ చంద్ర ఆదేశాల మేరకు గురువారం రాత్రి ఎల్లారెడ్డి మండలంలోని పలు హొటళ్లలో, దాబాలలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ...ఎవరైనా హొటళ్లలో లేదా దాబాల్లో అక్రమంగా మద్యం విక్రయించినా గాని, మద్యం సేవించినా గాని వారిపై కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు.






# గాడితప్పుతున్న జీజీహెచ్ పాలన

**రెగ్యులర్ సూపరింటెండెంట్ వచ్చినా మారని దుస్థితి**

**చక్రం తిప్పుతున్న ఒక వైద్యుడు?**

**భద్రత పేరుతో మీడియాపై పోలీసుల ఆంక్షలు**

నిజామాబాద్ బ్యూరో, ప్రజాజ్యోతి, జూన్ 27: జిల్లా జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్)లో పోలీసుల భద్రత మధ్య వైద్య సేవలు కొనసాగుతున్నాయి. ఏ సమస్య వచ్చినా ముందు పోలీసులు కలగజేసుకోవడం పరిపాటి. కానీ ఆసుపత్రి అధికారులు మాత్రం సమాధానం చెప్పరు. ఇక మీడియా ప్రతినిధులు కనిపిస్తే పోలీసుల హడావిడికి అంతే ఉండదు. సమస్య ఉన్నంత వరకు ఆసుపత్రి అధికారులు మాత్రం మీడియా ముందుకు రారు. ఆఫీసుకు వెళ్ళండి, సార్ వాళ్లతో మాట్లాడండి అంటూ పోలీసులే సమాధానం చెబుతున్నారు. కనీసం ఫొటో తీయాలన్న వీడియో తీయాలన్న ఆసుపత్రి సూపరింటెండెట్ అనుమతి కావాలి అని చెబుతున్నారు. కానీ అప్పటికే మీడియా ప్రతినిధులను తప్పించేందుకు బాధితులను అక్కడి నుంచి పంపిస్తున్నారు.

**ఎందుకు ఈ ఆంక్షలు...?**

సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజా సంబంధాలు ఉన్న శాఖల్లో మీడియాపై ఎలాంటి ఆంక్షలు ఉండవు అని చెప్పారు. కానీ నిజామాబాద్ జీజీహెచ్ లో మాత్రం పరిస్థితులు అందుకు పూర్తి భిన్నంగా ఉంటాయి. అడుగు అడుగున పోలీసులు నిఘా ఉంచుతున్నారు. ముఖ్యంగా ఆసుపత్రిలో రోగుల పట్ల వైద్యులు సిబ్బంది ప్రవర్తిస్తున్న తీరు పై మీడియాకు ఆంక్షలు విధిస్తున్నారు . దీనికి తోడు కొంతమంది వైద్యులు జిజిహెచ్ నుంచి రోగులను తమ సొంత ఆస్పత్రులకు తరలిస్తున్నారు. అలాగే భోజన వసతి ఏర్పాటు చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇప్పటికే భోజన వసతి ఏర్పాటు చేసే కాంట్రాక్టర్ పై ఎన్నో ఆరోపణలు ఉన్నాయి. ఏకంగా కాంట్రాక్టర్ ను మార్చి మరో వ్యక్తితో భోజన వసతి ఏర్పాటు చేస్తున్నారని బహిరంగ ఆరోపణలు ఉన్నాయి. అసలు కాంట్రాక్టర్ పత్తా లేదని, మరో వ్యక్తి ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలుస్తుంది. ఇది ఇలా ఉండగా కొందరు వైద్యులు రోగులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ బయటకు పంపిస్తున్నారు. అందుకు ఉదాహరణ పెర్కిట్ కు చెందిన బుజ్జమ్మ సంఘటనే. మీడియా అక్కడికి రాకపోతే ఈ విషయం బయటకు వచ్చేది కాదు. రోగులకు వైద్య సేవలు అందించి శాంతి ఆరోగ్య ప్రదాతలుగా ఉండాల్సిన ఆసుపత్రి వైద్యులు సిబ్బంది తమకు ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారు. అంతర్గతంగా జరుగుతున్న అక్రమాలు బయటకు రాకుండా ముందు జాగ్రత్తగా భద్రత ఏర్పాటు చేసి మీడియాపై ఆంక్షలు విధిస్తున్నారనేది బహిరంగం

**కనిపించని హస్తం ఎవరిది.?**

జిజిహెచ్ లో సూపర్డెంట్ పోస్ట్ కోసం గత నాలుగు సంవత్సరాలుగా పైరవీలు కొనసాగుతున్నాయి. ఎట్టకేలకు ఇన్చార్జి సూపరింటెండెంట్ ను తొలగించి రెగ్యులర్ సూపరింటెండెంట్ ను తీసుకువచ్చారు. కానీ జిజిహెచ్ లో మాత్రం పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉంది. వాస్తవానికి జిజిహెచ్ లో రోగులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించినప్పటికీ ముఖ్యంగా వైద్యులు సిబ్బంది కారణంగా పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. సీనియర్ వైద్యులు జూనియర్ వైద్యులు మధ్య అలాగే సీనియర్ సిబ్బంది జూనియర్ సిబ్బంది అంటూ రెండు వర్గాలుగా ఏర్పడి తమకు అనుకూలంగా వ్యవహరిస్తూ పనులు చేసుకోబోతున్నారు. ఇక కొంతమంది వైద్యులు అయితే తమ ఇష్టం వచ్చినట్లు విధులకు హాజరవుతున్నారు. ముఖ్యంగా సొంత ఆస్పత్రులు ఉన్నవారు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చేవారు రెండు వర్గాలుగా ఏర్పడి డ్యూటీలకు ఎగనామం పెడుతున్నారు. దీంతో రోగులకు సేవలు అందించాల్సిన పరిస్థితులు అగమ్య గోచరంగా తయారయ్యాయి. ఇటీవల ఒక పత్రిక రిపోర్టర్ వైద్యుల రిజిస్టర్ వివరాలు అడిగితే వివాదానికి దారి తీశారు. అలాగే మరో ఆర్టిఐ కార్యకర్త వైద్యుల వివరాలు ఇవ్వాలని ఎవరెవరు ఏ ఏ హోదాలో పని చేస్తున్నారని అడగగా ఆసుపత్రి అధికారులు వివరాలు ఇచ్చేందుకు నిరాకరించారు. ఇదంతా జరుగుతున్న ఈ తతంగం వెనకాల ఓ కనిపించని వైద్యుడు హస్తం పని చేస్తుంది. జిజిహెచ్ లో ఏ బడ్జెట్ ఫైల్ కదలాలన్నా, ఉన్నతాధికారులకు వెళ్లే ఏ ఫైల్ మీద సంతకాలు కావాలన్నా ముందుగా సదరు వైద్యుడు తమ ప్రైవేటు క్లినిక్ లో ఈ ఫైల్లను పరిశీలిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సదరు వైద్యుడు సిగ్నల్ ఇస్తే గాని ఆసుపత్రిలో అధికార వర్గాలు పనిచేయడం లేవనేది బహిరంగంగా చర్చించుకుంటున్నారు. అయితే ఇక్కడ సూపర్డెంట్ గా పని చేయాలి అంటే తన కనుసన్నాలో జరగాలని కోణంలో వ్యవహారం సాగుతుందని తెలుస్తుంది. దీనికి ప్రధాన కారణం ప్రభుత్వ వైద్యుల సంఘం లో పట్టుకోల్పోకుండా ఉంటూ జి జి హెచ్ లోను మెడికల్ కళాశాలలను తమ పంతానికి నెగ్గిచ్చుకుందేందుకు ఓ ఇద్దరు వైద్యులు ఆసుపత్రి సేవలను బ్రష్టుఫాస్ట్ చేస్తున్నారనే ఆరోపణలు సైతం కొనసాగుతున్నాయి. అందుకే ఈ కనిపించని హస్తం ఆస్పత్రికి వ్యవహారాల్లోనూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని తెలిసింది.